# ప్రజల మాట ప్రగతి బాట



## పద్మారావుగౌడ్‌కు శుభాకాంక్షలు



డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పద్మారావు గౌడ్ భీ ఫామ్ అందుకున్న సందర్భంగా మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత ఆదివారం ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

– అడ్డగుట్ట, అక్టోబర్ 15

## నెఫ్రాలజీ ఫోరం ఆధ్వర్యంలో అవగాహన



నిమ్స్ దవాఖానలో హైదరాబాద్ నెఫ్రాలజీ ఫోరం ఆధ్వర్యంలో నెఫ్రాలజీ, ఐసీయూ సిబ్బందికి ఒక్క రోజు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సును డైరెక్టర్ డాక్టర్ బీరప్ప ప్రారంభించారు. డయాలసిస్ టెక్నిక్స్, రీనాల్ రీప్లేస్‌మెంట్ ఎక్మో తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ముంబైకి చెందిన వైద్యులు డాక్టర్ వాలెంటైన్ లోబో, డాక్టర్ శక్తిరాజన్ తదితరులు పాల్గొన్నారు.

– ఖైరతాబాద్, అక్టోబర్ 15

## మున్నూరుకాపు మహిళా శక్తి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు



ఖైరతాబాద్, అక్టోబర్ 15 : మున్నూరుకాపు మహిళా శక్తి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. మహిళా శక్తి అధ్యక్షురాలు బండి పద్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో రాష్ట్రంతో పాటు నగర నలుమూలల నుంచి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

కార్యక్రమంలో హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఎల్. వేణుగోపాల నాయుడు, తెలంగాణ మున్నూరుకాపు జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్, రాష్ట్ర కోఆర్డినేటర్లు పగడాల అరుణ్ కుమార్, తుడి జనార్దన్, తెలంగాణ మున్నూరుకాపు సంఘం గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి పెరుక రమేశ్, పటేల్ యూత్ ఫోర్స్ రాష్ట్ర కన్వీనర్ అఖిల్ పటేల్,రాజేందర్ పటేల్, నిఖిల్, ప్రశాంత్, సాయి చరణ్, శ్రీకాంత్, క్రాంతికుమార్ పటేల్, మహిళా వింగ్ కన్వీనర్ దివ్య, మున్నూరుకాపు మహిళా శక్తి నాయకురాలు చామకూర సుజాత, అరుణ, సునీత, సంధ్య, కవిత, తులసి, అరుంధతి, శ్రీలక్ష్మి, వై. శైలజ, అరుణ, మమత, ఆండాలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి పద్మారావుగౌడ్ ప్రచారం ..

సికింద్రాబాద్, అక్టోబర్ 15: డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావుగౌడ్ సోమవారం నుంచి తన ఎన్నికల ప్రచారాన్ని పారంభించనున్నారు. అయితే ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఆయన పార్శిగుట్ట నుంచి ప్రచారం ప్రారంభించడం అనవాయితీ. 2004 ఎన్నికల నుంచి దీనినే అమలు చేస్తూ ఎన్నికల్లో విజయ దుందుభి మోగించడంతో పాటు తన మెజారిటీని పెంచుకుంటున్నారు. ఈసారి కూడా పద్మారావుగౌడ్ బౌద్ధనగర్ డివిజన్ పార్సిగుట్ట నుంచి ప్రారంభిస్తారు. ప్రచారంలో స్థానిక కార్పొరేటర్ శైలజతోపాటు ఇతర కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొనున్నారు. పద్మారావు అభిమానులు, వివిధ పథకాల లబ్ధిదారులు కూడా స్వచ్ఛందంగా ప్రచారానికి తరలి రానున్నారు. పెద్ద సంఖ్యలో కార్యకర్తలు హాజరుకావాలని బీఆర్ఎస్ నేతలు పిలుపునిస్తున్నారు.

## బీఆర్ఎస్ మ్యానిఫెస్టో సంక్షేమానికి దిక్సూచి

- కార్పొరేటర్ సామల హేమ
- సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



సీతాఫల్‌మండిలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కార్పొరేటర్ సామల హేమ, బీఆర్ఎస్ నాయకులు

సికింద్రాబాద్, అక్టోబర్ 15: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విడుదల చేసిన మ్యానిఫెస్టో సబ్బండ వర్గాల సంక్షేమానికి దిక్సూచిగా నిలుస్తున్నదని సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ సామల హేమ అన్నారు. అదివారం సాయంత్రం సీతాఫల్‌మండిలో ఆమె సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి మాట్లాడారు. సమాజంలోని అన్నివర్గాల అభ్యున్నతికి బీఆర్ఎస్ అధినేత మ్యానిఫెస్టోను ప్రకటించడం హర్షణీయమని కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా మహిళా సంక్షేమానికి ఈ మ్యానిఫెస్టోలో పెద్దపీట వేశారని పేర్కొన్నారు. ఇప్పటికే తొమ్మిదన్నర ఏండ్ల పాలనలో అందరికీ సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందాయన్నారు. అన్ని రకాల పింఛన్లను రూ. 5 వేలకు పెంచడం, సౌభాగ్యలక్ష్మి పథకం కింద అర్హులైన మహిళలకు రూ. 3వేల గౌరవ వేతనం, దివ్యాంగుల పింఛన్లు రూ. 6వేలకు పెంపు, రైతు బంధు సాయాన్ని రూ.16వేలకు పెంచడం, ఆరోగ్యశ్రీ పథకం రూ.15 లక్షల పెంపు, అర్హులైన వారందరికీ రూ.400కే సిలిండర్, తెల్లరేషన్ కార్డు ఉన్నవారికి సన్నబియ్యం, కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా పేరుతో రూ.5లక్షల భీమా పథకం వంటి గొప్ప పథకాలు మ్యానిఫెస్టోలో ప్రకటించారని పేర్కొన్నారు. ఒకవైపు దళిత, గిరిజన, బీసీ కార్యక్రమాలు కొనసాగిస్తూనే, మైనార్టీల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం మరింత కృషి చేస్తున్నదని కేసీఆర్ చెప్పడంపై కార్పొరేటర్ ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాద్‌లో మరో లక్ష డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణానికి హామీ ఇవ్వడం, అగ్రవర్ణ పేదలకు గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేస్తామనడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జాకీర్, శేఖర్ రాజేశ్, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

### అసరా పింఛన్ల పెంపు హర్షణీయం..



బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా ఉన్నది. ప్రధానంగా అసరా పింఛన్లు రూ. 2016 నుంచి రూ. 3016లకు పెంచడం హర్షణీయం. అంతేకాకుండా ఐదేండ్లలో రూ. 5 వేలకు పెంచుతామని హామీ ఇవ్వడం గొప్ప విషయం. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రూ.216 మాత్రమే ఇచ్చేది. మా జీవితాల్లో వెలుగులు నింపిన సీఎం కేసీఆర్ ప్రభుత్వం మళ్లా రావాలే..

- గడ్డం ప్రసాద్, బీదలబస్తీ


## పేదలకు భరోసాగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో

- డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతాశోభన్‌రెడ్డి



ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 15: పేద, మధ్య తరగతి ప్రజలు, రైతుల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ఉన్నదని నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతాశోభన్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పేదలకు గ్యాస్ సిలెండర్‌ను రూ. 400లకే అందించడం చారిత్రక నిర్ణయమని అభిప్రాయపడ్డారు. రైతు బీమా తరహాలో పేదలకు సైతం ఆరోగ్య బీమా ప్రకటించడం సీఎం కేసీఆర్‌కే మాత్రమే సాధ్యమని అన్నారు. పెన్షన్ల పెంపు కూడా అదే కోవకు చెందినదేనని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ గతంలో మేనిఫెస్టోలలో ఇచ్చిన హామీలను అమలు చేయడమే కాకుండా లేని అనేక కార్యక్రమాలు అమలు చేసిన ఘనత ఉందని పేర్కొన్నారు. నేటి రాజకీయాల్లో ఇచ్చిన మాట ప్రకారం హామీలు అమలు చేయగల వ్యక్తి ఒక సీఎం కేసీఆరేనని, ఆయనను మరొకసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## 'సంపద పెంచు - పంచు' అనే నినాదంతో మ్యానిఫెస్టో



బీఆర్ఎస్వీ నాయకుడు తుంగ బాలు

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 15: ముఖ్యమంత్రి కేసీఆర్ విడుదల చేసిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టో 'సంపద పెంచు – సంపద పంచు' అనే నినాదాన్ని ప్రతిబింబిస్తున్నదని బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు కొనియాడారు. ఈ మ్యానిఫెస్టోతో ఢిల్లీ పెద్దలకు భూకంపం వచ్చినట్లుగా ఉందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతు బంధు రూ.16వేలకు పెంచుతామనే ప్రకటనతో రైతుల ఆనందానికి రెట్టింపయిందని అన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం రూ.15 లక్షలతో సీఎం కేసీఆర్ ఆరోగ్య తెలంగాణకు నాంది పలికారని కొనియాడారు. రూ. 400లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామన్న ప్రకటనతో ప్రతి కుటుంబం ఆయనపై విశ్వాసం ప్రకటిస్తున్నదని పేర్కొన్నారు. ఆసరా పెన్షన్ల పెంపుతో బలహీనవర్గాలు మరింత ధైర్యంగా బతకనున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మరోసారి కాంగ్రెస్ రనౌట్ కాక తప్పదని ఎద్దేవా చేశారు.


### ఉద్యోగులకు అండగా సీఎం కేసీఆర్



గత పాలకులు ప్రభుత్వ ఉద్యోగులను పట్టించుకున్న పాపాన పోలేదు. తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ సార్ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ ఉద్యోగులకు అండగా నిలిచారు. ముఖ్యంగా ఉద్యోగులకు సీపీఎస్‌పై అధ్యయన కమిటీ ఏర్పాటు చేయడం హర్షణీయం. అదేవిధంగా ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయడం మరింత సంతోషకరం. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో చేర్చిన అంశాలన్నీ స్వాగతించాల్సినవే. అన్ని వర్గాల అభ్యున్నతికి సీఎం కృషి చేస్తున్నారు.

- పాక సాయి, ఉద్యోగి, సీతాఫల్‌మండి

### పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించి ఇచ్చిన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు



ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చిన విధంగానే పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు నిర్మించి ఇచ్చి వారి సొంతింటి కలను సాకారం నెరవేర్చిన మహా నాయకుడు. హైదరాబాద్ మహానగంలో ఇండ్లు లేని పేదలకు డబుల్ బెడ్‌రూం ఇల్లు కట్టించి వారి కుటుంబాల్లో వెలుగులు నింపారు. అదేవిధంగా నగరంలో మరో లక్ష డబుల్ బెడ్‌రూం ఇండ్లను నిర్మిస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించడం అభినందనీయం. ప్రజలు ఆయనకే మద్దతు పలుకుతారు.

- కాముని వీరస్వామి, సికింద్రాబాద్

### బీమా పెంపుతో పేదలకు కొండంత ధీమా



ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద మనసుతో తెల్లరేషన్ కార్డు ఉన్న వారందరికీ రూ. 5 లక్షల బీమా సౌకర్యం కల్పించి వారి జీవితాల్లో కొండంత ధీమా కల్పించారు. కుటుంబ యజమానికి ఏమైనా అయితే ఆ కుటుంబం రోడ్డునపడుతుందనే భయం ఉండేది. ఇప్పుడు బీమా సౌకర్యంతో కాస్త ధైర్యంగా ఉండవచ్చు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మా కుటుంబమంతా రుణపడి ఉంటుంది. ఆయన మరోసారి ముఖ్యమంత్రి అయి, తెలంగాణను గొప్ప రాష్ట్రంగా తీర్చిదిద్దాలి.

- వెంకటేశ్వర్లు, ఓయూ పరిధి..

## రైతుల సంక్షేమం,అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం రాష్ట్ర చైర్మన్ బొమ్మిరెడ్డి కృపాకర్‌రెడ్డి

హిమాయత్‌నగర్, అక్టోబర్ 15: తెలంగాణ రాష్ట్రంలోని రైతుల సంక్షేమం,అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం రాష్ట్ర చైర్మన్ బొమ్మిరెడ్డి కృపాకర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం నారాయణగూడలోని తాజ్‌మహల్ హోటల్‌లో సంఘం రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల్లో రైతులు వారి అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయడం వల్ల నల్గొండ జిల్లాలోని కొన్ని మండలాల్లో సరఫరాలో కొంత అంతరాయం ఏర్పడిందే తప్ప యూరియా కొరత లేదన్నారు. సరఫరాలో జరిగిన జాప్యానికి బాధ్యులుగా చేసి వ్యవసాయ అధికారులను సస్పెన్షన్ చేయడం జరిగిందని వారిని విధుల్లోకి తీసుకోవాలని కోరారు. సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.కృపాకర్ రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్,విజయనిర్మల, సంతోషి,మానస, రమ్యశ్రీ, గిరిప్రసాద్,యాకయ్య పాల్గొన్నారు.



నారాయణగూడలోని తాజ్‌మహల్ హోటల్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న బొమ్మిరెడ్డి కృపాకర్‌రెడ్డి